

# బ్రతుకుపంట

బలివాడ కాంతారావు

**అసలు యీ రంగంలోకి దింపింది రాజి. రాజి తక్కువది కాదు. వయసు కురకుర లాడుతుంటే వయ్యారాన్ని వెదజల్లుతూ పరిగెత్తు కొచ్చింది.**

మిట్టమధ్యాన్నం ఎండలో రంగడి తెరచిన తడిక తలుపు ముందు నిల్చుంది. తెలిసిన పిట్టకాదు. ఎదరగా బోర్లపడుతున్న పిట్టలాలేదు. మౌనంగా నిల్చున్నా యెండలో అగ్నిమంటలా వుంది.

రంగడిది కత్తిరించినజుత్తు. కనికరించే కంటిచూపే! దొంతుపన్నున్నా దొంగ బుద్ధిలేదు. కుదురైన పళ్ళవరసవున్నా పక పక నవ్వలేదు. పటాలంలో పనిచెయ్యక పోయినా. పోలీసువుద్యోగం కాకపోయినా యెప్పుడూ కాకీనిక్కరే వేస్తాడు. కోతలు కొయ్యడుగాని యెల్లప్పుడూ కట్బనియాన్‌తోనే వుంటాడు.

ఈ వదిలేసిన పిక్కలూ దండలూ. యీ పిక్కలాంటిపిల్ల మనస్సులో పూరి పూరి తమాయించుకోలేక వచ్చేసినట్లు నిల్చుంది. రంగడికి తొందలాప్రాకే అల వాటులేదు. తుమ్మెదలా ఝూమ్మని రొద చేస్తుంటే, గిన్నెలో వేసుకున్న అన్నం గిన్నెలోనే వుంది.

"ఆ కుండలో యాదైనామిగిలినాదా?" అందిరాజి. సిగ్గుతో చింత చిగురులా కాకుండా, వగలుతో మామిడి చిగురులా వుందిరాజి. కొత్తగా వుంది. సగం రాజికి పెట్టి మిగతాసగం తనుతిన్నాడు. తిన్నాక "ఎంత తెలివయిన వాడివి" అన్నది. ఇంకా మాటలూ, చూపులూ. ముదరకం డానే దగ్గరగా కట్తున్న యింటిపనిలోనికి వెళిపోయింది. రంగడు దగ్గరలోనున్న ఫేక్టరీలో పనికి వెళిపోయాడు. మరుచటి రోజు అదే సైముకు వచ్చింది రాజి. అది వస్తుందనిరంగడుపసికట్టి వుదయమే యిద్ద రికి సరిపడ్డట్లువండాడు. ఈసారి పరిచయం వున్నవాడితో పంతమాడినట్లు వాకిట కూర్చుందిగానీ తిండి యిమ్మని అడగ లేదు. రంగడే తిండికి పిల్చాడు. తిన్నాక రెండు గిన్నెలు కడిగేసి, మూతి చీరకొంగుతో తుడుచుకుంది. కొంగు తడిచినా కోకంతా తడిచినట్లు రాజి నిల్చుంటే, మాటాడలేని మగాడ్ని చూసి "ఎంత పర సుడివి నువ్వు" అంది రాజి.

"ఎలాగ పోల్చుకున్నావు?" అడుగుతూ దగ్గరయ్యాడు.

"రెండు రోజులకేమనమద్దిన

మొక్కలా మొలిపించేసి పువ్వుల పుయ్యం చేసినావు."

'నీది యెవర్నీ యెరగని బాగోతమా?'

"నాకు నేనే."

వల్లంతా ఒంపులతో వెలిగే దీపంలా వుంది. పువ్వులా నవ్వుతోంది. వచ్చ గడ్డిలా మనసులో వ్యాపించేసింది. తెగిన తాడేమో, చిల్లులకడవేమో అన్న అనుమానం వచ్చినా, తన తత్వం తెలుసుకున్న వడుచులా వుంది?

"వలపిస్తావా? వయ్యారం యిస్తావా?" అని అడిగేడాడు.

ఇలాంటి విషయాల్లో వెర్రిగుర్రంలా వరుగెత్తే సాహసం అలవరచుకున్నాడు.

"రెండూ తీసుకో" అంది రాజి నిదానంగా.

"రెండు యిచ్చి బందన లేస్తావా?"

"బందుగులకి దూరం అయినా-నీలాటి దానికి సేరువున వుంటేనే బతుకుపంట" అంది ముసిముసి నవ్వుతూ.

ఇద్దరి మనసుల్లో మదన తాపాలు సెలయేర్లులా జారటం వలన- ఆ సెలయేర్లు ఒకచోట కలవక తప్పలేదు. వారంరోజుల నాడు కూరగాయాలు తరుగుతూ-

"నాను యీ కత్తిపీట లాంటిదాన్ని" అంది రాజి

"కత్తిపీటకి వదు పులవ్వన్న సామెతుందిలే. నివ్వెప్పుడూ వంచదారచిలకవే" ఆ వాడైన కత్తిపీటవైపు చూస్తూనే అన్నాడు.

"నీ నోటి తీపి పులుపు కాకముందే."

"ఏటామాటలు?"

"మీ మగోలు తక్కువోలుకారు. గురి సూసి గుండె మీదే బాణం గుచ్చుతారు."

"నేను గుచ్చనులే."

"మగోడు ఆడదానికి గుచ్చుతాడు ఆ ఆడదాని యెవ్వారంలో చిక్కుకున్న యింకోమగోడికి గుచ్చుతాడు."


"ఇంకో మొగుడున్నట్టు మాటాడత న్నావు."

"ఏటి సంగతి?" చిరాకుగా అన్నాడు రంగడు.

"ఈ మాట పుస్తెకట్టినోడే అడగడానికి హక్కున్నాది"

"పుస్తెకట్టకపోతే హక్కులేదా?"

"పుస్తెకట్టకపోతే మనం సేస్తున్నవని




దొంగయాపారం అయిపోతాది."

"సిక్కుల్లో పడినట్టున్నావే?"

"నీదీ నాదీ తెలియని బాగోతమా?" అంది రాజి నవ్వుతూ.

"నాబాగోతం సెపతాను. నీ బాగోతం సెపతావా? ఈయాల యెవరిదెంత బాగోతమో తేలిపోవాల."

"సెప్పు. అటుదిటు కాకుండా సెప్పు. నాను యిటుదటు కాకండా సెపతాను" అంటూ కత్తిపీటమీద దృష్టి పోనిచ్చింది.

రంగడుభుజాలెగరేస్తూ "అటు సూస్తావేటి ఇటుసూడు" అని కండలన్ని ఒకసారి పొంగించి వంకరటింకరయాపారం నాసేతకాదు. నీతోటియాల సెపతన్నా వంటే.... అరికి నీకూ తేడా వున్నాది"

"ఏటా తేడా?"

"అలు అతికిన సెయ్యిలయిపోనారు."

"మరినానో?"

"నివ్వా? అసలుసెయ్యి అయిపోనావే. నిన్నొదలటం అంత సులువు కాదు"

"సులువుకాను-సెపతానుగానీ, ముందా యెవ్వరాలేటో సెప్పు."

"ఒక వడుసుది అన్నయ్యాఅని వరస కట్టి నాకీ సదువునేర్పి, నన్ను కట్టుకోవా అన్నాది. ఎలాగ యెలాగని గింజుకుపోతంటే ఆమాకి తెలుసుకుని పుస్తెకట్టిన మొగుడు పారొచ్చినాడు. పిల్లనితెచ్చి యెదరపెట్టినా కదలనంటే కదలనని పేచీ పెట్టింది. ఆ మగోడి గోడు నాకు అర్దం అయిపోనాది. పిల్లతల్లిని మరిపించేసినదీని పులుకు సూసి వదలబుద్దయి లేదుగానీ-నాలాటిమగోడు-నెమ్మదైనోడు. అంతా మ:సిపోయి యేలుకుంటా నంటున్నాడు. లేని కోపం ఆ పసందైన వడుసుమీద తెచ్చుకున్నాను."

"తెచ్చుకొని?"

"మళ్ళా ఆ సిలకని అడిలో దానిగూడు లోనికి తోలేగాను"

"ఇంకో ఖూనీ యెలాగసేసినావో సెప్పు"

"నా మగసిరికి మురిసిపోవాలిగాని-ఖూనీ అంతావేటిఖూనీ, నీలాగే మోజువడిందా కత్రి. ఒకనాడేమన్నాదో తెలుసునా?"

"పుస్తె కట్టమన్నాదా?"

"బాగా పోల్చి నావు? నా సావాసంతో బిడ్డనికనాలని మనసుపుట్టేసిందట."

"ఇంకా?."

"లోకంలో పుస్తెకట్టినాకట్టకపోయినా అవసరాలు తీర్చుకోడానికేకదా ఆలుమగలాట ఆడేస్తారు"

"పుస్తనంత సులకన సెయ్యేక."

"అదేటి తావేణా?"

"ప్రతిమనిషి పుట్టినప్పుడుపేరుండదు. పుస్తెకట్టిన మొగోడు. కట్టించుకున్న ఆడది ఆ పుట్టిన కందకు పేరిస్తారు."

"కూడూగుడ్డా లేకపోయినా పేరుండాలంటే యీ పుస్తె కట్టడంతప్పదా?"

"తప్పదు."



"అయితే పుస్తై తే కట్టేస్తాను"

"సందడి సెయ్యకపోతే, సాచ్చం పెట్టకపోతే సత్తెం నిలవదు."

"అయితే బయటకి పద" అన్నాడు. ఇరుగు పొరుగువాళ్లు చేరేసరికి సాయంత్రం అయింది. పాక యెదర కొబ్బరి కమ్మలుతో చేసిన పందిరక్రింద పెళ్లి. పుస్తె కట్టబోయేముందు పాకలోనికి వచ్చి ఒకడు గట్టిగా అరిచాడు.

"దీనికి పెళ్లయి పోయింది. విడాకులు తెంపుకోకండా యేటీపని?"

రాజి కళ్లు కోపంతో నిల్చుండి పోయాయి. ఆవేశంతో "ఎవడన్నాడు నాకు పెళ్లయి పోనాదని?"

"పుస్తె తెంపుకుని పారొచ్చినావు. ఎందరు సాచ్చులు కావాలి?"

చుట్టూ మూగిన ప్రజలు పల్చబడక ముందే రాజి నిల్చుని రంగడివేపు చూస్తూ "వాడు నిజం దాస్తున్నాడు. నా మాట నమ్మితే పుస్తె కట్టు. లేదన్నావో? వచ్చిన దారినే పోతాను" అంది.

ఆమె అగ్నిగోళంలాంటి చూపు కారుతున్న కన్నీటి మీదనించి, ముఖాన రాసుకున్న పసుపుపై పడి రంగురంగుల హరివిల్లుగామారింది. ఆ మనోహర దృశ్యం చూసాక రంగడు మాటాడకండా రాజి మెడలో పుస్తెకట్టేశాడు

వెంటనే పాదాలకు మొక్కిన రాజి, ఆ పాదాలను ముద్దులపూలతో పూజించేసింది. మూడు రాత్రులు ముచ్చెమటలు పోసినా, ముఖాలు సుఖాల ప్రతిబింబాలుగా మెరుస్తున్నాయ్. నాలుగోరోజు యెవరి పనులకు వాళ్ళు వెళ్ళిపోయారు. వారం రోజులు దాటింది. రాజి వచ్చేసరికి రంగడు ఆ సాయంత్రం "నీ కోసం యెవడో వచ్చినాడు" అన్నాడు.

"పేరు సెప్పనేదా?"

"లేదు."

"నల్లగున్నాడా?"

"ఉన్నాడు."

"మెడలో ఆంజనేయుల బిళ్ల వుందా?"

"ఉన్నాది"

"అయితే మరెవడో కాదు. వాడే"

"ఎవడు వాడు?"

"ఒక్కడేవచ్చినాడా? సాచ్చుల్ని తెచ్చినాడా?"

"ఒక్కడే. సాల మరియాదగా మాటాడినాడు."

"ఆడినవ్వంతా యిషమే. జాగర్త!"

"నీ కోసం వచ్చినాడు. నా కోసం రానేదు"

"ఆడిపిట్టకోసం, పట్టున్న పెట్టునే నరికే యెదవ."

"ఇంతకీ కతేటి?"

ఆనాడు నీయవ్వారం సెప్పుకున్నావుగానీ నా బతుకు యిన్నావుకాదు. ఊర్లో బతకలేక రైలెక్కి పట్నం వచ్చినాను. ఈ టేసనులో యీ మూటలు మోసినోడు నాసంగతి పసికట్టేసినాడు. ఆడి మరియాద సూసి మోసపోనాను." యెందుకో అలా అంటుండగానే రాజికి నవ్వు వచ్చేసింది.

"ఏల నవ్వుతన్నావు?"

"పుస్తె కట్టానన్నాడు. కట్టమంటే యెందరికి కట్టమన్నావు అన్నాడు. యెర్రి యెదవ. ఏ రాయిచ్చుకో ద్దేనాకు తగులాద్దా?" అంటూ మెడలో ఆ పుస్తె పట్టుకుంటూ.

"ఇది మనిద్దర మద్దిన నమ్మకానికీ, విలకడకీ గురుతు. నాకు నీవు నీకునాను అనుకుని బతనిచ్చేపేణం యిది అంటూ సగర్వంగా "నన్నిప్పుడాదేం సెయ్యగలడు?"

"నాను లేనప్పుడు నీమీదికిరాడుకదా?" అన్నాడు ఆతృతగా రంగడు.

"మనిద్దరినీ ఆదేం సెయ్యలేడు" అంటుండగానే వెనుకనించి మాటలు వినిపించాయి.

"మొగుడ్నికదా. పౌరుసం వున్నోడ్ని కదా. ఒకమాటంటే సెట్టువదిలిన కోతిలా యిల్లొదిలి వచ్చేడమేనా రాజీ?"

ఆవిన్నవించుకునే మాటల ధోరణితో రాజి భగ్గుమంది!

"పో పోరా! పుస్తె యెలాగుంటాదో నీకు తెలుసునురా?"

"మన పెళ్ళికి అంత కరుసుసేసినాను మరిసిపోనావా?"

"కర్సుపెట్టినాడు. సత్తు రూపాయి యిలవలేనోడు."

"నా జబ్బ సత్తు మర్సిపోనావా?"

"తుప్పుపట్టిన యినపముక్కవి. ధూ" అని వాడి ముఖంమీద వుమ్మి బయటకు వెళ్ళిపోయింది. గొరేషు రంగడివేపు తిరిగి సవినయంగా.

"నా పెళ్ళాం అని తెలిస్తే అంత పని సేసేవోడివా? దీన్ని భరించనేవు. వారం రోజుల్లో యీ పుస్తె తెంపుకొని యింకొకడితో లేచిపోతాది"-ఇలా అంటుండగానే ఫడాలున రంగడు చెంపపెట్టుతగిలించాడు చెంప తడుముకుంటూ గొరేషు వెళ్ళిపోతుంటే చెంప నిమురుకుంటూ రాజి పకపక నవ్వింది.

రంగడికి రాజితో కాపురం రోజుకు రోజూ కొత్తగా వుంది. సుఖసంతోషాలు



## బర్మింగ్‌హామ్‌లో సింజానో

రేపటి సూర్యఫలం కోసం
  నేటి మునిమాపున వెదజల్లిన
లక్ష విత్తులీ నక్షత్రాలు....
(పేరబుల్ ఆఫ్ ది సోయర్ చదువుతున్న
నల్లని మేఘం పక్షి ఆకారంలో వచ్చి ముక్కున
ఏరుకొని పొడుచుకు పోయింది విత్తనాలు)
రేపటి సూర్యతేజం కోసం
నేటి సంజలు రాల్చిన
నెత్తుటి చుక్కల కెంజాయ....
నేటి నుంచి అందుకొని
రేపటి కందించే కన్వేయరు రేయి!

* * *

గాలి కెంగేలుతో
నా కలల జరీ చీరలల్లుతోంది
పురాతన రక్తాస్థిమజ్జా హృదయాలతో
నాగరక లోకం పర్యటించడానికి
ఆ గమించిన అధునిక మానవుణ్ణి!
నాకు తెరువేది? మావటి మజిలీ ఎక్కడ?
ఋషినీ ఋక్కునీ నేనే....
నేనెవరి నుంచి ఏమేమీ తీసుకున్నానో
ఎవరెవరి కేమే మివ్వనున్నానో
తెలియని సుడిగాలిని!
వడిగా సాగే వరదనీటి ఉప్పెనని!
ఏ రహస్య మందిరం నుంచో
అవిరళంగా వినిపించే ఘంటానాదంలాగ
నాలో నిరంతరం మ్రోగే
పంచేంద్రియ సంచలనం
వ్యక్త వ్యక్తాల నడుమ కలవరింతల పులకరింతల
ఒడిదుడుకులతో
నిర్మిస్తుందొక అపూర్వ కాల్పనిక లోకం
అవు నవును నేనే
నిదరోతూ నడిచే కాలాన్ని....
ఒరలో ఒదిగిన పురాతన కరవాలాన్ని
నా ఒడిలో కరిగిన మట్టి పెళ్ళలెన్నెన్నో?
నా ఒడిలో మరిగిన పరిమళా లెన్నెన్నో?
నా చే(వ్రా)ళ్ళలో మేలుకొన్న ఇలకోళ్ళకు
సుందర సంగీతా లిచ్చేనా?
ఐదేళ్ళనాటి కలలోని మాటలకిపుడు
అడుగులలో కోటలు మొలిచానా?
నా మదిలో కలిసిన స్వప్నరాశు లెన్నెన్నో?

* * *

హే సాకీ!
అందించవె మధు చషకం-
రాత్రి మంత్రపేటి కదా?
పురాచరిత ప్రకరణాలు కదిలించే
బర్మింగ్ హామ్!
హేమావతి నడచిరావె....
అతిథిశాల ప్రాంగణాన సంకీర్తన వినపించవె!
రేపు మరల ఇదే రీతి
సూర్యఫలం కొరకు వెదికి
నిద్రరాని కలలో వలె
అలసై మేల్కాంచు గాక!

* * *

....సోమసుందర్

---

మాటిమాటికినెమరువేసుకోతగ్గట్లున్నాయి. పెరుగుతున్న మక్కువలో యిద్దరి తెలివి తేటలు కలియటం వలన, యిద్దరి రాబడులు కూడికవలన బతుకుపంట పండింది.

ఒకరాత్రి రంగడు పాకలో నిద్దర పోతున్నాడు. రాజీ ప్రక్కనున్నా తెలి వేసేవుంది. ప్రతిరాత్రీ అర్ధరాత్రిదాటాకే నిద్దర-అదీ మాగన్ను నిద్దర.... మధ్యలో తెలివివచ్చేది. చీకటిలోకళ్ళువిప్పి చుట్టూ చూస్తోంది. ఎవరోటార్చిలైటు వేస్తున్నట్లు పోల్చుకోగానే కళ్ళు వాల్చింది. మళ్ళీ చీకటి. కుడిచేతిని చాపి గోడదగ్గరనున్న బట్టను తాకింది. అందులోదాచిన వస్తువు చేతికి తగిలింది. రంగడు బోర్లపడి మంచి నిద్దరలోనున్నాడు. గుమ్మంకు కట్టిన తడిక కదిలిన చిన్న చప్పుడైంది. ఎవరొ చ్చిందీ. వాడి చేతిలోయేమున్నదీ పోల్చు కోవడానికి తగ్గ వెలుగుంది.

ఒక్కసారి ఆ చీకటో కత్తియెత్తిన వాడి మీదే అంతకన్నావాడైన కత్తిపోటు పడింది. కుప్పలా గొరీషు పడిపోయాడు. వాడు తెచ్చిన టార్చిలైటు వెలిగించింది. రంగడు ఆతృతగా లేచిపోయాడు.

ఏమైందీ అర్ధంచేసుకున్న రంగడు మాటాడలేకపోయాడు. రక్తం ఆ చచ్చిన వాడి మెడనించి కారుతునే వుంది.

రాజీ ఒక్కసారి పెళ్ళుబికేవుద్రేకంతో వాడవాడంతా వినిపించేటట్లు-

"ఆనాడు నా ముకానికి మసిపూసారు. మణువుతోబతుకుతుండే నాచెట్టునే నరకా ని వచ్చాడని" అరుస్తూ రంగడ్ని పట్టు కుని ఆదేవనిగా సంతోషంతో యేదేదో చేపేస్తోంది

రంగడి దృష్టిలో యిప్పుడు రాజీరంభా కాదు. ఊర్వశీకాదు. తనబతుకును పండిం చిన పెళ్ళం. ఆమె మెడలోని పుస్తె తన గుండెకు తగులుతునేవుంది.

మీరు నా అభిప్రాయంతో ఏకీభవించకపోతే అది మీ దురదృష్టం. నా ఉద్దేశమేమిటంటే ఈ అచ్చు యంత్రమనేది రావడముంది చూచారా యిది దేశానికి పెద్ద జెడ దైపోయింది.

వంట చెయ్యడం ఎలా? అందుకొక పుస్తకం. పెరట్లో కూరగాయలు పండించడం ఎలా? అందుకొక పుస్తకం. ఆఖరుకు 'మీ బిడ్డల్ని మీరు పెంచడమెలా?' ఇందుకున్నూ ఒక పుస్తకమే! ఏమండీ, నాకు తెలియక అడుగుతాను. మన స్వంత బిడ్డల్ని మనం పెంచుకోడానికి కూడా మనకింకొకడి బోడి సలహాలు కావలిసివచ్చాయా?

ఆ పప్పులు మా దగ్గరుడకవు. మా వూళ్ళో మేము బిడ్డల్ని పెంచే పద్ధతే వేరు. ఇది మిగిలిన లోకులకంతా ఆదర్శప్రాయమని నాగట్టి నమ్మకం. కానీ దీన్ని గురించి లోకానికి తెలియవద్దా? తప్పకుండా తెలిసితీరాలి. అందువల్ల లోకకల్యాణం నిమిత్తం ఈ పనికి పూనుకోడమైంది.

ఒకనాటి ఉదయం మావూరి బడిగంట మ్రోగింది. 'టంగు టంగున మ్రోగింది.' అని నేను చెప్పలేదు. ఇందులోని ఆంతర్యాన్ని మీరు శ్రద్ధగా గమనించాలి. కొండవూటనీళ్ళు త్రాగడం వల్ల రాచిపోయిన గొంతుకలా బడిగంట తుస్సు తుస్సున మ్రోగింది. అందుకు కారణం 'బెల్ సుత్తి' మాయం కావడం! ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే బడికి చాలామంది పిల్లలు ఏడింటికల్లా వచ్చేస్తారు. వచ్చింది మొదలు ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా ప్రహరీ మొండి గోడలపైన, చెట్లకొమ్మలపైన, పూరింటి దూలాలపైన ఎక్కిగా సర్కస్ ఫీట్లు అభ్యాసం చేస్తారు. గంట తొమ్మిది కావచ్చేటప్పటికి బెల్ కొట్టే మహదవకాశాన్ని చేజిక్కించుకోడం కోసం మా పిల్లలుచేసే వ్యక్తిగత ప్రయత్నాలవల్ల 'బెల్ సుత్తి' మాయమైపోతుంది. ఎవడి దగ్గరుంటుందో అంతుపట్టదు. బడిలో నేను హెడ్మాస్టర్ని గదండీ! (బడిబయట నాకు చాలా హోదాలున్నాయిలెండి.) 'రేయ్, గంటకొట్టండ్రా.' అని నేనరుస్తాను. అప్పుడు బెల్ కు చేరువగా వున్నకుర్రాడు చేతికిదొరికిన కంకర రాయితో దాన్ని వాయించేస్తాడు. పాపం, గంట టంగుటంగున మ్రోగమంటే ఎలా మ్రోగుతుంది? అదండీ విషయం!

గంట మ్రోగిన తర్వాత ఆనాటి ఉదయం మా బడిలో ప్రార్థన అనే తతంగం కూడా జరిగింది. ప్రత్యేకత ఏమీలేదు. అన్నిరోజులూ ఎలా జరుగుతుందో, ఆ రోజున్నూ అలాగే జరిగింది. గంట కొట్టడానికి, ప్రార్థన చేయడానికి అట్టేతేడా వుండవలసిన అవసరం లేదని మా పిల్లల నిశ్చితాభిప్రాయం. భక్తినీ, సంగీతాన్ని మైనస్ చేసి ప్రార్థనా గీతాన్ని ఒక సామూహిక ఘోషగా వినిపించడం చిరకాల సాధనవల్ల వాళ్ళకలవడిన కూసువిద్య.

ప్రార్థనానంతరం హాజరు పట్టీచేతబట్టుకుని నేను క్లాసు రూంలోకి జొరబడ్డాను. జొరబడ్డానికిదేమైనా ఆహవరంగమా అని మీరనుకోవచ్చు. ఇంచుమించుగా అంతేనండీ! జనాభా పెరగడంవల్ల, ధరలు పెరగడంవల్ల, నిరుద్యోగులు పెరగడం వల్ల, దరిద్రం పెరగడంవల్ల మానవ జీవితం పరిసరాలతోనూ, పరిస్థితులతోనూ ఒక అనివార్యమైన పోరాటంగా పరిణమించింది గదా! మా పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యేటప్పటికి పరిస్థితులు మరింతగా విషమించవచ్చు. అందువల్ల దూరదృష్టితో భావి జీవితానికిఅవసరమైన తరిబీదునంతా మేము కుటుంబ స్థాయినుంచీ, పాఠశాలస్థాయినుంచీ వాళ్ళకందిస్తున్నాము. అసలింతవరకు ముందు 'క్లాస్ రూం' అన్నాను కదండీ! అది వట్టి అర్థంలేని మాట! క్లాసు కొక్క రూమయితే అది క్లాసు రూము. అన్నిక్లాసులూ ఒక రూములోనే ఉంటే దాన్ని క్లాసు రూం అనడం ఎలా పొసుగుతుంది? మధ్య గోడలేని అయిదంకణాల పూరిండ్లు రెండింటిని కలిపి దానికి మేము 'ప్రాథమిక పాఠశాల' అని బోర్డు తగిలించాము. నేమ్ బోర్డు వ్రేలాడుతూవుంటుంది గనుక అది పాఠశాల కాదని నిరూపించడం మీ తరం కాదు. మేకల మందను దడిలోకి తోలినట్టుగా రెండువందల యాభై మంది పిల్లల్ని మేము అందులోకి తోలేస్తాము. క్లాసుకు క్లాసుకు మధ్య హద్దు లేవీ కనిపించకపోతే, అది వర్గరహిత సమాజానికి మేము వేస్తున్న పునాది అని మీరనుకోవాలి. అయితే మా కొండ గుర్తులేవో మాకున్నాయనుకోండి! ఆగ్నేయ మూలలో ఒకటో క్లాసు, నైరుతి మూలగా నాలుగో క్లాసు. వాయవ్యం ఈ అయిదు. ఈశాన్యంలో రెండు.... అబ్బ, ఎంతతొంద

